



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, ఏప్రిల్ 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# మన యువతకు జపాన్‌లో ఉద్యోగాలు!

సీఎం సమక్షంలో రెండు సంస్థలతో 'టామ్‌కామ్' ఒప్పందాలు

వచ్చే ఒకటి రెండేళ్లలో 500 ఉద్యోగాలకు అవకాశం

రాష్ట్రాభివృద్ధికి జపాన్‌లోని తెలుగువారు సహకరించాలన్న సీఎం రేవంత్

టోక్యోలో తెలుగు సమాఖ్య సమావేశానికి హాజరు



హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యం ఉన్న యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా అక్కడి సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. జపాన్‌లో అధిక ఉద్యోగావకాశాలున్న రంగాలను గుర్తించి, ఆయా ఉద్యోగాలకు తెలంగాణ యువతను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్)' ద్వారా పంపించడానికి వీలుగా అక్కడి రెండు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. జపాన్‌కు చెందిన టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో టామ్‌కామ్ శనివారం ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. అంతకుముందు జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ నేతృత్వంలోని అధికారుల బృందం

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో తొలిసారి నిర్మల్‌లో మహిళా కమాండోస్

45 రోజులపాటు

మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ

టీం శివంగిగా పేరు..

ప్రారంభించిన మంత్రి సీతక్క

నిర్మల్‌టౌన్: వివిధ రంగాల్లో మహిళా శక్తి భాగస్వామ్యం వేగంగా పెరుగుతున్నా.. కొన్ని కష్టతరమైన రంగాల్లో ఇప్పటికీ తక్కువగానే ఉన్నది. ముఖ్యంగా భద్రతా దళాలు, పోలీస్ విభాగాల్లో పురుషాధిక్యమే కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చే పనికి నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పునాది వేశారు. త్రివిధ దళాల తరహాలో జిల్లాలో మహిళా కమాండోస్‌ను తయారు చేశారు. పురుషులకు దీటుగా మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారుచేశారు. వారికి 'టీం శివంగి'గా నామకరణం చేశారు.

**45 రోజుల శిక్షణ**

టీం శివంగి కానిస్టేబుళ్లకు 45 రోజులపాటు కఠోర శిక్షణ ఇచ్చారు. శారీరక దృఢత్వం, పరుగు పందేలు, వెరైటికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ,

(మిగతా 2వ పేజీలో)



## మిథున్‌రెడ్డిని 8 గంటలపాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు


విచారణ ముమ్మరం చేసిన సిట్

మిథున్‌రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్

ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## 6 గంటల నిద్ర, 2 గంటల వ్యాయామం

ఇదే నా ఆరోగ్య రహస్యం: అమిత్ షా



న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన ఆరోగ్య రహస్యాన్ని వివరించారు. సరైన ఆహారం, రోజులో ఆరు గంటల నిద్ర, రెండు గంటలపాటు వ్యాయామం అనే సూత్రాలను తు.చ. తప్పక పాటించడం వల్లే ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించారు. లివర్ డే సందర్భంగా శనివారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. 2020 నుంచి పాటిస్తున్న ఆరోగ్య సూత్రాల వల్లే బరువు తగ్గానన్నారు. 'కంటి నిండా నిద్ర, నీరు, సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం అనే నియమాలను పాటిస్తున్నా. వీటి ఫలితంగానే ఎలాంటి ఇంగ్లీష్ మందులను వాడాల్సిన అవసరం నాకు ఇప్పటివరకు రాలేదు. డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడలేదు'అని ఆయన వివరించారు. నేటి యువతరం కూడా

(మిగతా 2వ పేజీలో)



## బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

నలుగురి స్వార్థం కోసం నాలుగు గోడల మధ్య రూపకల్పన

బీఆర్ఎస్ నేతల మాట వినలేదనే వీఆర్వో వ్యవస్థ రద్దు

ధరణిపై సదస్సులు పెట్టి ఉంటే నేతల వీపులు చింతపండయ్యేవి

అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గద్వాల జిల్లాలో ఉద్రిక్తతల మధ్య మంత్రి పర్యటన

నాగర్‌కర్నూల్/గద్వాల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగు గోడల మధ్య కూర్చొని, నలుగురి స్వార్థం కోసం రూపొందించిన చట్టమే ధరణి అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే

27న ఇంటిపార్టీ పండుగకు బస్సుల్లో బయలెల్లాలె

సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలె

కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలె

అనుమానం వద్దు.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా

తుఫాను వేగంతో అధికారంలోకి వస్తం : కేటీఆర్

సనత్‌నగర్ నేతలతో సభ సన్నాహక సమావేశం



హైదరాబాద్, ఏప్రిల్ 19 : 'ఊరూరా.. వాడవాడలా గులాబీ జెండాలు ఎగరేసి హోరుగా నినదిస్తూ.. దిక్కులదిరేలా జై కొడుతూ ఈ నెల 27న ఇంటిపార్టీ ఆవిర్భావ సభకు దండులా కదంతొక్కాలె' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా జెండా గద్దెలు లేకుంటే నిర్మించుకోవాలని, మరమ్మతులుంటే చేయించుకోవాలని

(మిగతా 2వ పేజీలో)

# టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పల్లె లక్ష్మణరావు గౌడ్, బద్దం ధనుంజయ్ గౌడ్

### కాటమయ్య కిట్ల పంపకం వేగవంతం చేయాలి-మధుయాష్కి గౌడ్ కు వినతి





హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : గాంధీభవన్ లో తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కి గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, మరియు గౌడ సంఘం నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గీతా కార్మికులకు కాటమయ్య కిట్లను (సేఫ్టీ మోకలు) లను పంపకాలను వేగవంతం చేయాలని కోరారు, గీతా కార్మిక సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు, గీతా కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కల్లుగీత వృత్తిదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గీత పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని, గౌడ విద్యార్థుల విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించాలన్నారు, జనాభా ప్రతిపదికన గౌడ కులస్తులను స్థానిక సంస్థల చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గౌడ సామాజిక వర్గ సమస్యలను పరిష్కరించాలని కోరారు

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావం**

**ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాళ్ళు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**



వార్త మిర్రర్ జగిత్యాల (తిరుమల శంకర్) ఏప్రిల్ 19 : ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో యాసంగి పంట సీజన్ లో 7లక్షల 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 407 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఓపెన్ చేశామని, అవసరమైన టార్పాలిన్ కవర్, గన్ని బ్యాగులు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలో రైస్ మిల్లర్లతో కూడా ఎటువంటి సమస్యలు లేవని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లతో సిద్ధంగా ఉన్నారని, రైస్ స్టోరేజి, మిల్లింగ్ కు ఎటువంటి సమస్య లేదని అన్నారు. కోనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, డి ఆర్ డి ఏ రఘువరన్, డిపిఓ నీటిపారుదల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి వస్తు సామాగ్రి అందజేసిన తల్లిదండ్రులు

మిర్యాలగూడ ఏప్రిల్ 19:- (వార్తమిర్రర్) : అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి పిల్లల తల్లిదండ్రులు చేయుత అభినందనీయమని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, గాంధీనగర్ సెక్టార్ పరిధి హౌసింగ్ బోర్డ్-1 అంగన్వాడీ కేంద్రం పరిధిలో పిఓ మమత ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరం విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ కేంద్రం అభివృద్ధి కోసం కుర్చీలు-2, చాపలు-2, బెడ్ షీట్, కుక్కర్, అన్నం గిన్నెలు-2, ఎగ్ బౌల్స్-12, పలకలు-15, అంగన్వాడీ టీచర్ నాగమణి పిల్లలకు వాటర్ బాటిల్స్, పెన్సిల్, ఏరేజర్స్, పలకలు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు ఇలా అంగన్వాడి కేంద్రానికి వస్తు సామాగ్రి బహుకరించడం అభినందనీయమని మమత అన్నారు. తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మొహమ్మద్ నజీమా బేగంటీచర్ నాగమణి జూనియర్ అసిస్టెంట్ రాములు, బిసి కవిత లబ్ధిదారుల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



# మే ఒకటి నుండి అంజిరెడ్డి రివర్ ఆసుపత్రిలో గుండె, కిడ్ని వైద్యానికి ఆరోగ్యశ్రీ వర్తింపు

### ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన ఏకైక ఆసుపత్రి .. ఎండి డాక్టర్ శ్రీనివాసరెడ్డి



మిర్యాలగూడ, ఏప్రిల్ 19:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆస్పత్రిలో మే ఒకటి నుండి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేసే తాము అనేక క్లిష్టతర శస్త్ర చికిత్సలకు సౌకర్యవంతంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అందులో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రక్రియలన్ని పూర్తయ్యాయని మే ఒకటి నుండి ఆరోగ్యశ్రీపై సేవలు మొదలు పెడతామన్నారు. గత రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో వుంటూ ఎన్నో క్లిష్టతర శస్త్ర చికిత్సలు చేసి విజయవంతమయ్యామన్నారు. ఆసుపత్రిలో అధునాతన సూపర్ స్పెషాలిటీ సేవలు, సౌకర్యాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించిందన్నారు. మిర్యాలగూడలో ఐఎస్ఓ సర్టిఫికెట్ కలిగిన మొదటి ఆసుపత్రి తమదేనన్నారు. మే నుండి హృద్రోగ చికిత్సల కోసం అధునాతన సౌకర్యాలతో కూడిన మిషన్లను, నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులను తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారికి అత్యవసర చికిత్సలు అందజేయడంలో తమకు అపార అనుభవం ఉందన్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రి సిద్ధంగా ఉందనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్థోపెడిక్ డాక్టర్ నవీన్, డాక్టర్ అనిల్, డాక్టర్ గుర్నాథరెడ్డి, డాక్టర్ శ్రీరామ్ రాజా, డాక్టర్ ప్రశాంత్, హెచ్ఆర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఉన్నత పదవి పొందిన ఉపాధ్యాయునికి ఆత్మీయ సత్కారం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 19 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేసిన సిరిపురం మహేష్ మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగ ఉన్నతి పొందిన సందర్భంగా భూపతిపూర్ పాఠశాల లో ఘనంగా సన్మానించి ఆయన సేవలను గుర్తు చేసుకొని మునుముందు ఇంకా ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, తాజా మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ఏనుగు రాజారెడ్డి, అనుపథ యూత్ సభ్యులు రమేష్, అంజయ్య, గ్రామ యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, శంకరయ్య, మహేష్, వంశీధర్ రావు, సురేష్, వేణు, సంజీవ్, హుస్సేన్, కమురుద్దీన్ పుష్పలత, భవాని, సరోజినీ, శైలజ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## నాగర్కర్నూల్ జిల్లా న్యాయమూర్తులకు ఘన వీడ్కోలు

కల్వకుర్తి ఏప్రిల్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- గత మూడు సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా బదిలీ పై వెళ్తున్న డి. రాజేష్ బాబు,జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధారిటీ కార్యదర్శి డి.సబిత వీడ్కోలు సమావేశం నాగర్ కర్నూల్ కోర్టు ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది . నాగర్ కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు కార్యక్రమానికి కల్వకుర్తి కోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, కల్వకుర్తి కోర్టు జూనియర్ న్యాయమూర్తి కావ్య, కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి జోష్న, నాగర్ కర్నూల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి ల తో పాటు బార్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా డి.రాజేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అందించిన సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలను పలు న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిందం కృష్ణయ్య, న్యాయవాదులు లక్ష్మణ్ రాజు, ఎస్ .మల్లేష్ ,బీ. మల్లేష్ యాదవ్, ఏ. జంగయ్య తదితరులు హాజ హాజరై శాలువా పూలమాలతో వీడ్కోలు పై వెళ్తున్న జడ్జీలను ఘనంగా సత్కరించారు. వారు కల్వకుర్తి కోర్టు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.



## అడవిపంది మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 19 : మాకు వచ్చిన సమాచారం తో అడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్నాడన్న సమాచారంతో జగిత్యాల రాయికల్ మండల గ్రామం లింగాపూర్ గ్రామానికి వెళ్లి తనిఖీలు చేయగా దండుగుల నరసయ్య తండ్రి పేరు రెడ్డి ని పట్టుకొని కేసు బుక్ చేసి కోర్టు కు తరలించడం జరిగింది అని అటవీశాఖ రేంజ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ టీ. భూమేష్, సెక్షన్ ఆఫీసర్ మల్లయ్య, బీట్ ఆఫీసర్ పాష పాల్గొన్నారు.

## వృద్ధురాలు మెడలో నుంచి ఐదుతులాల బంగారు గొలుసు లాక్కెళ్ళిన గుర్తు తెలియని యువకుడు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 19 .... ఇంట్లో ఉన్న ఓ వృద్ధురాలిని మాటలతో మభ్యపెట్టి మెడలో ఉన్న ఐదు తులాల బంగారు గొలుసు బలవంతంగా లాక్కెళ్ళిన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బిపిఎల్ కాలనీలో తమ సొంత ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్లో నివాసం ఉంటున్న బాలమణి( 65) సంవత్సరాల వృద్ధురాలు. తమ సొంత ఇంటి షటర్ కాళీ ఉండడంతో టులెట్ బోర్డ్ పెట్టింది. గుర్తుతెలియని (35) సంవత్సరాల వయసు గల ఓ వ్యక్తి ప్లైన్ ద్విచక్ర వాహనంపై శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వచ్చాడు. ఖాళీగా ఉన్న షట్టర్ ఎంతకు కిరాయికి ఇస్తావ్.. అంటూ.. మాటలతో మభ్యపెట్టి ఇంట్లో 20 నిమిషాల పాటు ఆ వృద్ధురాలు తో మాట్లాడుతూ కూర్చున్నాడు. త్రాగడానికి మంచి నీళ్లు ఇవ్వండి అమ్మ అంటూ చెప్పాడు. దీంతో ఆ వృద్ధురాలు మరో గదిలో మంచినీరు తీసుకురావడానికి వెళుతుండగా వెనుక నుండి వెళ్లి ఆమె మెడలోని బంగారు గొలుసు బలవంతంగా లాక్కెళ్ళాడు. ఫిర్యాదు అందుకున్న మారేడుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తుమ్మ వినయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన శ్రీరామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19.... తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తుమ్ము వినయ్ కి తన నివాసంలో జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కో..ఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్

## నాచారంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర






నాచారం, ఏప్రిల్ 19 ( వార్త మిర్రర్ ) :ఏఐసీసీ మరియు టీపీసీసీ మరియు డిసిసి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కోర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జి. కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సేవాలాల్ వెంకటేశ్, వి. మహేశ్ యాదవ్, టి. రాకేష్, గొల్లం నరేష్, జాఫర్, మహమ్మద్ షాహిద్, బాలరాజ్, ఎన్. సునీల్ రెడ్డి, నర్సింహారావు , అజీమ్,%ు% రాజేష్, కుమార్, చంద్రశేఖర్, మహమ్మద్ షరఫుద్దీన్, నర్సింహ రావు, చందు, వి. జి. క్రాంతి, గడ్డం శ్రీనివాస్, యూసుఫ్, ముద్సుదన్ చారి, అబ్రహం, టీ. హెచ్. రమేష్, శ్రావణ్ గౌడ్, ఎం. సంతోష్ రెడ్డి, అశోక్, నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఉమా, షాహీన్, లీలావతి, రమేష్, భారతమ్మ, రజియా సుల్తానా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం ఏప్రిల్ 19 ( వార్త మిర్రర్ ) :

సావర్కర్ నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం రోడ్డు పూర్తిగా గుంతల మయమైందని కొత్త సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నాచారం చౌరస్తా లో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ నీళ్లు సావర్కర్ నగర్ కు వస్తున్నాయని ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. కార్పొరేటర్ అనుకూలంగా స్పందించి నెల లోపల పరిష్కరిస్తామని సావర్కర్ నగర్ లో కొత్త సిమెంట్ రోడ్డు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, లక్ష్మారెడ్డి, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 19 :( వార్త మిర్రర్ )

నారాయణపూర్ మండల కేంద్రంలోనిఅల్లందేవి చెరువు గ్రామానికి చెందిన ఏర్పుల రాములు మాతృమూర్తి ఏర్పుల ముత్తమ్మ ఇటీవల మరణించడంతో ఏర్పుల రాములు మిత్రుడు అయినటువంటి నకరికల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత చెనాగాని కృష్ణ గౌడ్ ఖర్చుల నిమిత్తం 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుర్వి నరేష్ గౌడ్ సుర్వి సురేష్ గౌడ్ చిలువేరు గణేష్ జువ్వ గోని శ్రీకాంత్



## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేత

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 19 :( వార్త మిర్రర్ )

నారాయణపురం మండల కేంద్రంలో అభయ పౌండేషన్, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గత మూడు నెలలుగా శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు మరియు సబ్సిడీ కింద కుట్టు మిషన్లు అభయ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకు బాలచందర్ శిక్షణ కేంద్రానికి సహకరించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తో కలిసి అందజేశారుఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు పాలా అంజయ్య, గునిగంటి రాజు,దూసరి వెంకటేష్ గౌడ్, బద్దుల యాదగిరి యాదవ్, ఆంధ్రప్రభ విలేకర్ కొండా శ్రీకాంత్ గౌడ్,విలేఖరి సింగం కృష్ణ,యువజన కాంగ్రెస్ కార్యదర్శిలు ఉప్పల నాగరాజు, కొండా నవీన్ గౌడ్, శికిలామెట్ల శివప్రసాద్, బానోతు కిరణ్ నాయక్, ఈసం శివ, అభయ ఫౌండేషన్ సభ్యులు మండల, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

**శివారు కాలనీలలో అభివృద్ధిని అడ్డుకుంటున్నది ఎవరు.**

**రాచకాల్వ ఆక్రమణలపై ఎప్పుడో ఫిర్యాదు చేశాం.**

**ఎమ్మెల్యేగా ఉండి మీరేం చేశారు.**

**వ్యక్తిగత విమర్శలు చేసి స్థాయిని దిగజార్చుకుంటావా.**

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై బిజెపి నేతల ధ్వజం**

ఎల్బీనగర్,19 ఏప్రిల్ :రాచకాలువ పై ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు జరిగింది బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనేనని అప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డి ఏం చేస్తున్నాడని బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రశ్నించారు. శనివారం సచివాలయ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శివారు కాలనీలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించడానికి తాము విశ్వ ప్రయత్నం చేస్తున్నామని, అందులో భాగంగా హయత్ నగర్ కు ఔట్లెట్ ఇచ్చేందుకు అవకాశం ఉండడంతో దాని నిర్మాణానికి కృషి చేశామన్నారు. తనకు క్రెడిట్ దక్కోద్దన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆయన అనుచరులు రాచ కాలువ డ్రామాను తెరపైకి తీసుకు వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. రాచకాలువపై అక్రమ నిర్మాణాలను కూల్చి వేసేందుకు తాము ఫిర్యాదు చేయడంతో పాటు అక్కడే నిల్చుంటామని దమ్ముంటే ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు కూడా వచ్చి కూల్చివేతలకు సహకరించాలని సవాలు విసిరారు. ప్రజలు నాకు మొదటి సారి పోటీ చేసిన తనను ప్రజలు గెలిపించారని వారికి రుణపడి ఉండి సేవ చేస్తున్నానని తెలిపారు. 118 %+.ా% తో ప్రజలకు ఒరిగిందేముందని ప్రశ్నించారు. బాధితులందరికీ రిజిస్ట్రేషన్ చేస్తామని ఆ జీవోను తీసుకువచ్చి దాన్ని ఒక పనికిరాని జీవో గా మార్చారన్నారు. అప్పుడు ఇచ్చిన కన్వీనియన్స్ డీడ్లు ఎందుకు పనికిరాకుండా పోయాయని అన్నారు. గ్రేటర్ లోనే నెంబర్ వన్ కబ్జా కోర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.... బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డిగ్రేటర్



హైదరాబాదులోనే నెంబర్ వన్ కబ్జా కోరుగా సుధీర్ రెడ్డి నిలబడతాడని బిజెపి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలోని 11 డివిజన్లలో సుధీర్ రెడ్డి కబ్జాలు కనిపిస్తాయన్నారు. కబ్జాలను ప్రోత్సహించి అక్రమంగా డబ్బు సంపాదించడం సుధీర్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. బి.ఎన్.రెడ్డి నగరి డివిజన్లో రాచకాల్వ ఆయనకు ఇప్పుడు గుర్తు వచ్చిందా అని ప్రశ్నించారు. దానిపై క్రిస్టల్ ఎవెన్యూను నిర్మిస్తున్నప్పుడు ఈయన అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న విషయం మర్చిపోయారా, అప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దాంతో పాటు ఆ పక్కనే ఏర్పాటు చేసిన జి స్క్వేర్ వెంచర్ లో 8 ఎకరాలకు పైగా చెరువు ఉన్న సంగతి ఎమ్మెల్యేకు తెలవదా? ఆ చెరువును పూర్తిగా మాయం చేసి వెంచర్ చేస్తుంటే అధికార పార్టీలో ఉన్న నువ్వు ఏం చేశావో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఎన్నో భూములను ఆక్రమించి పైపై మెరుగులతో అభివృద్ధిని చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నావని ఇకపై నీ ఆటలు చెల్లవని హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే మాత్రం వాటిని తన ఖాతాలో వేసుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. దీనిని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.వెంట రౌడీలు లేకుండా తిరువలేని దుస్థితిలో ఎమ్మెల్యే...కార్పొరేటర్లు వంగ మధుసూదన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి తన వెంట రౌడీలు, డ్రగ్స్ గంజాయి మత్తు బానిసలు లేకుండా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితిలో ఉన్నాడని చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మన్సు రాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి లు ఆరో పించారు. తన పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కార్పొరేటర్ల హక్కులను కాలరాశి కనీసం నిధులు తేకుండా అంగు ఆర్భాటాలు మాత్రమే చేశాడని గుర్తు చేశారు. నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయల నిధులు వస్తే కేవలం 50 లక్షలు ఖర్చు చేసి మిగతా నిధులు ప్రభుత్వానికి వెళ్లి పోయేలా చేశాడని విమర్శించారు. ప్రజలకు కార్యకర్తలకు సీఎంఆర్ఎఫ్ కింద 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఇప్పిస్తూ తన అత్త మామలకు మాత్రం అక్రమంగా నకిలీ సర్టిఫికెట్లు పెట్టి 40 లక్షల రూపాయలు ఇప్పించుకున్నాడని ఇది సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కొన్ని నిధులు వచ్చి అభివృద్ధి ముందుకు సాగుతుందని ఈయన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వెలగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. రాజకీయాలు ఎన్నికల వరకే చేస్తామని ఒకసారి ఎన్నికల అయిపోయిన తర్వాత పార్టీల కతీతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన స్వార్థం కోసం ఇతర పార్టీ కార్పోరేటర్లతో పాటు తన పార్టీ నాయకులను కూడా అణిచి వేస్తాడని విమర్శించారు. ఒక్కో డివిజన్లో ఒక్కో కార్పొరేటర్ ను టార్గెట్ చేస్తూ అవాకులు చవాకులు పేలుతూ మాట్లాడుతున్నాడని, దీనికి సరైన రీతిలో బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ఎల్బీనగర్ ప్రజలు సుధీర్ రెడ్డి దుర్నీతిని అరాచక రాజకీయాన్ని గమనిస్తున్నారని, ఇక ఆయనకు ఇక్కడ భవిష్యత్తు ఉండదని, నియోజకవర్గం నుంచి తరిమి తరిమి మలక్ పేటకు పంపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్ రెడ్డి, చిత్రాంజన్, శశికాంత్, యాదిరెడ్డి, జగన్మోహన్ చారి, దేవేందర్, అశోక్ రెడ్డి, సైదులు,శర్మ,పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, సీనియర్ నాయకులు రఘురాం నేత, శంకరయ్య గౌడ్, గంగం ప్రేమ నాథ్, శరత్ కుమార్, శివ శంకర్ గౌడ్, మహేందర్ రెడ్డి,సుధీర్, పవన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, రమేష్,ఫణి, కిషోర్,మురళి, విజయ్, రాజు,సురేష్ కుమార్, గౌరీ శంకర్, ప్రేమ్, శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక మర్రి కృష్ణ హాల్లో ఏర్పాటు చేసిన మూలం సంతకు మంచి స్పందన





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19...... గ్రామభారతి, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ మూలం సంతను శనివారం తార్నాకలోని మర్రి కృష్ణాహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, సంస్కారం అందించేదే ఈ మూలం సంత అని పేర్కొన్నారు. కావునా ప్రజలందరూ దీన్ని ఆదరించాలనీ కోరారు. ఈ సంతలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుంచి చేతి వృత్తుల వారు, రైతులు దాదాపు 80కి పైగా స్టాల్స్ను ఏర్పాటు చేశారు. ఇందులో పర్యావరణ పరిరక్షణ, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే వ్యవసాయ, గోఆధారిత వస్తువులను విక్రయానికి అందుబాటులో ఉంచారు. తార్నాక పరిసర ప్రాంతాల నుంచి వినియోగదారులు అధిక సంఖ్యలో సంతన సందర్శించారు. 20 వన మూలికలతో తయారు చేసిన దవా చాయ్ను ఉచితంగా అందించారు. సౌపర్ణిక హెల్త్ అండ్ ఫుడ్ ప్రోడక్ట్ తార్నాక వారు ఏర్పాటు చేసిన దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారాలకు ఆదరణ.. కొర్రలు, ఊదలు, సామలు, అరికెలు, అండ్రు కొర్రలు, రాగులు వంటి మిల్లెట్లతో తయారు చేసిన ఇడ్లీ, దోశ రవ్వ, మిల్లెట్. తాటి బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలు దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారపదార్థాలు అని నిర్వాహకులు కల్యాణి తెలిపారు. మన పూర్వీకులు ఈలాంటి ఆహారం తీసుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. అందుకే బ్యాక్ టూ రూట్స్ అనే లక్ష్యంతో ఈ మూలం సంత ఏర్పాటు చేస్తుందన్నారు. మిల్లెట్ ఆహారంగా తీసుకోవడం. ద్వారా గ్లైసమిక్ ఇండెక్స్ కంట్రోల్లో ఉంటుందన్నారు. వీటికి ప్రస్తుతం ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ మూలం సంతలో మిల్లెట్తో తయారు చేసిన లడ్డులు, మురుకులు, చక్రాలు, చిక్కీలు వంటి ఇన్స్టంట్ ఆహారాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కృష్ణారెడ్డి, మల్లేషం, గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ,ప్రధాన కార్యదర్శి మోహన్ తదితరులున్నారు.

## మినర్వా బ్యాంకేట్ హాల్ లో లివింగ్ ఈజీ, ట్రూ, కమ్యూనిటీ మిల్లెట్స్ ప్రారంభం

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ మినర్వా బ్యాంకెట్ హాల్ లో లివింగ్ ఈజీ ట్రూకమ్యూనిటీ మిల్లెట్స్ ను ప్రారంభ కార్యక్రమం ను శ్రీమతి అమల అక్కినేని చేతుల మీదుగా శనివారం రోజు హైదరాబాద్లో ఘనంగా ప్రారంభించారు ప్రముఖ నటి, సామాజిక కార్యకర్త శ్రీమతి అమల అక్కినేని . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె, ఆహారం, ఆధ్యాత్మికత, ఆరోగ్యం, ఉద్యమోన్ముఖత ఈ నాలుగు అంశాలు మన జీవితంలో ఎంతో కీలకం అని తెలియజేశారు.ఈ లెట్ సి ప్రారంభ వేడుక సందర్భంగా ఆమె ఒక ముఖ్యమైన సందేశం ఇచ్చారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆర్థికంగా బెటర్ , ఆనందంగా జీవించాలి. అలాంటి జీవితం కోసం లెట్ సి ద్వారా ఫిజికల్ మీటింగ్స్, ఆన్లైన్ సమావేశాలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అందరికి ప్రస్తుతం సభ్యులైనా, రాబోయే సభ్యులైనా ఈ కమ్యూనిటీ నుంచి మంచి సహాయం లభిస్తుంది" అని తెలిపారు.ఆమె తాను గత కొంతకాలంగా సిరిధాన్యాలను (మిల్లెట్లు) ఉపయోగిస్తున్న విషయాన్ని పంచుకున్నారు. ప్రజలంతా మిల్లెట్లు తినడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యం మెరుగవుతుంది అని సూచించారు. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. మిల్లెట్స్. కం ద్వారా మిల్లెట్లపై అవగాహన పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు.మధ్యతరగతి యువతను మిల్లెట్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని కూడా ఆమె ప్రశంసించారు. ఈ ప్రయాణానికి మార్గదర్శకుడిగా ఉన్న లెట్ సి చేర్మన్ శ్రీ ప్రసన్న శ్రీనివాస్ శరకడం పనితీరును కొనియాడారు.ఇంకా, 50 మంది డాక్టర్లతో ఏర్పాటు చేసిన హెచ్. ఎన్. ఎ కౌన్సిల్ గురించి మాట్లాడుతూ, ఇది 2025 నాటికి 1000 మందికి పెరిగే లక్ష్యంతో ముందుకెళ్తుందని అభినందించారు.ఈ సందర్భంగా ప్రసన్న శ్రీనివాస్ శరకడం మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులు – ఉదయాన భోజనాల పొడులు, నూడుల్స్, పాస్తా, స్నాక్స్, మిఠాయిలు మొదలైనవి– గురించి వివరించారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం ఒక మిల్లెట్ భోజనం తీసుకోవాలి అనే లక్ష్యాన్ని తెలియజేశారు.డాక్టర్ మోనికా, శ్రవంతి , హెచ్. ఎన్. ఎ కౌన్సిల్ తరపున మాట్లాడుతూ మండలాల వారీగా ఆరోగ్య అవగాహన పెంచేందుకు డాక్టర్లు కృషి చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీశ గోషికా, సీఏ ప్రవీణ్ కుమార్, మిల్లెట్ రైతులు, వినియోగదారులు మరియు లెట్ సి సభ్యులు పాల్గొన్నారు.








## అద్విక్ రాజ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న -మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

చౌటుప్పల్ మండలం మల్కాపురం ఆందోల్ మైసమ్మ టెంపుల్ బాలాజీ ఫంక్షన్ హాల్ లో చింతకింది సుధాకర్–రజిత ల కుమారుడు అద్విక్ రాజ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన, ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్లశ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, తెలంగాణ బిక్షం, రిపోర్టర్ సికిల మెట్ల ప్రభాకర్, శరణార్థి తెలంగాణ రిపోర్టర్ గంగపురం సాయి, గుండమల్ల సతీష్, దూసరివెంకటేష్ గౌడ్, చిలువేరు శ్రీశైలం, చింతకేలి సుధాకర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కల్వకుర్తి ఏప్రిల్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:– పేదింటి ఆడబిడ్డల వివాహాలకు సీఎం రేవంత్ రెడ్డి మేనమామలాగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని జీడిపల్లి గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కి పరాకాష్ట:



కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి, అక్రమాలకు దోచుకోవడం దాచుకోవడం లూటీ చేయడం అని బిజెపి రాష్ట్ర నాయకులు ఎనుగంటి రాజు నేత మండిపడ్డారు. ఇటీవల అక్రమంగా నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి చార్జి సీట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ సోనియాగాంధీ మరియు ఇతరుల పేర్లను ప్రస్తావించడం అందుకు నిదర్శనం అని తెలిపారు. 2జి కుంభకోణం,దాన కుంభకోణం, బొగ్గు కుంభకోణం,బోఫోర్స్ కుంభకోణం,కామన్వెల్త్ కుంభకోణం,తాజాగా నేషనల్ హెరాల్డ్ కుంభకోణం ఇలా చెప్పుకుంటూ పోతే ఏ నుంచి జెడ్ వరకు అన్ని అక్రమాలే చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అవినీతి అక్రమాలకు అడ్డాగా కాంగ్రెస్ పార్టీ మారిందని రాజు నేత దుయ్యబట్టారు. గత 70 సంవత్సరాల భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ 12 లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని ఇప్పుడు గురివింద గింజ సామెత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిభ్రమించి, మోడీ గారి సమర్థవంతమైన పరిపాలన చూసి ఓర్వలేక అసహనానికి లోనవుతు భారతీయ జనతా పార్టీ నాయకుల మీద నోరు పారేసుకోవడం, వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని దీన్ని ఎంత మాత్రం సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని రాజు నేత తెలిపారు.



## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడపడుచులకు ఎప్పుడు అండగానే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ ఠాగూర్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి డిపో గౌరవ అధ్యక్షులు సంజీవ్ యాదవ్, యువ నాయకులు సంతు యాదవ్, వెంకటేష్, ఆంజనేయులు, శ్రీశైలం లబ్ధిదారులు పాల్గొన్నారు



## నరేంద్ర మోదీ అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ పై పోలీసు స్టేషన్ లో పిర్యాదు.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీద ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను శనివారం రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ బి సి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మీద మియాపూర్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, పట్టాభిరామ్, కిరణ్ కుమార్ రెడ్డి, మన్య సురేష్ ప్రభాకర్ పారానంది నాగులు, జే శ్రీను ,పాపయ్య, మన్యం, జె. ప్రసాద్, జె శీను, అప్పారావు, పత్తి బాషా శివ, అభిషేక్, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.





మిర్యాలగూడ ఏప్రిల్ 19:- ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ -2025 శనివారం ఎంఎల్సి శంకర్ నాయక్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ నుండి రాజీవ్ చౌక్ వరకు రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఏసక్రీస్తు చూపిన త్యాగాల బాటలో అందరూ పయనించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కాంతయ్య, సిహెచ్ విద్యాసాగర్, కెఎస్ విక్టర్, కోడిరెక్క మట్టయ్య, హాళ్లపల్లి రవి, పెయ్యల ప్రసాద్, రత్నం, నాయకులు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## లక్పతి నాయక్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయడం అభినందనీయం

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ ఏప్రిల్ 19:-( వార్త మిర్రర్ ) రిటైర్డ్ ఎంఇఓ లక్పతి నాయక్ ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీసే విధంగా టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో పానుగోతు లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 60 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించబడిన టాలెంట్ టెస్టులలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సామాజిక బాధ్యతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొందిన, ఉన్నత విలువలు కలిగిన చిరస్మరణీయ వ్యక్తి లక్పతినాయక్ అని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ఇచ్చి ఉన్నత విద్య వైపు మళ్ళించడం అభినందనీయమని, సేవలు విస్తృతపరిచి గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ముందుకు పోవాలని పేర్కొన్నారు. మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ బాల్య స్నేహితుడు లక్పతినాయక్ ఆశయాలను సజీవంగా ఉంచుటకు కుటుంబ సభ్యులు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందించడం ఆదర్శనీయమని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి.సక్రు నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో గురుకులాలలో మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో సీట్లు ఇప్పిస్తామన్నారు. కార్యక్రమంలో, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ బాబురావు నాయక్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, లావూరి వెంకన్న, రవి నాయక్, పానుగోతు లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోపీనాథ్, పాలు గోతు అజయ్ విజయ్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, దాకు, హనుము పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ స్కామ్ గురించి ప్రజలకు పూర్తిగా తెలియాలి.

**బీజేపీ ఓ.బి.సి రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్**

**బి.సి నాయకుడైన భారత ప్రధాని నరేంద్ర మోదీ పైన కాంగ్రెస్ నాయకుల విమర్శలు**

**ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదంతో మాల వర్గానికి చెందిన నాయకుడు అద్దంకి దయాకర్ అక్కసుతో విషం చీమ్ముతున్నాడు.**

**ప్రజలు తిరస్కారించిన కాంగ్రెస్ నాయకులు స్థాయి మరిచి మాట్లాడితే బీజేపీ కార్యకర్తలు బుద్ధి చెపుతారు.**



సంస్థాన్ నారాయణపురం 19: ( వార్త మిర్రర్ )సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ ఓ.బి.సి రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ ఈ.డి సోనియా, రాహుల్ గాంధీలపై మనీలాండరింగ్ ఆరోపణలతో అధికారిక ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.దానికి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఈ. డి కార్యాలయాల ముందు నిరసనకు పిలుపునిస్తే ఆ కార్యక్రమంలో ఎస్సీ మాల వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ అనే పాకిస్థాన్ ప్రేమికుడు. దేశ ప్రధానిని ఇష్టం వచ్చినట్టుగా తన స్థాయిని మరిచి మాట్లాడాడు. కేవలం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఎస్సి వర్గీకరణ కు కావసిన ప్రభుత్వ పరమైన అడ్డంకులను తొలగించడం తో ఆ అక్కసు తో మోదీ పైన, బీజేపీ పైన, ఆర్. స్. స్ పైన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారు. మరో కాంగ్రెస్ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ పదవి వ్యామోహం తో బీజేపీ పైన, కేంద్ర మంత్రుల పైన పరుశ పాదాల తో దుశిస్తున్నారు. అసలు కాంగ్రెస్ అంటేనే మోసం కాంగ్రెస్ అంటేనే దగా కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలకు పార్టీ. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ,మరికొన్ని కుటుంబ పార్టీలు కలిసి ఐక్య ప్రగతి శిలా కూటమి పేరుతో 2004-2014 వరకు భారత దేశాన్ని పాలించారు. ఆ ప్రభుత్వ హయాంలో కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ పేరుతో కాంగ్రెస్ నాయకుడు సురేష్ ఖాల్మాడి ఈ స్కామ్ లో ప్రధాన సూత్రదారి,యు.పి.ఏ భాగస్వామి నాయకులు బొగ్గు స్కామ్, ఆదర్శ్ స్కామ్ లో మహారాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనాయకులు ప్రధాన సూత్రదారిగా ఉన్నారు.బొఫోర్స్ స్కాములతో లక్షల కోట్ల రూపాయల దేశ సంపదను కొల్లగొట్టిన ఏకైక పార్టీకి కాంగ్రెస్. నేషనల్ హెరాల్డ్ స్కామ్ నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను 1938లో అఖండ భారతదేశం స్వాతంత్ర్య సమరయోధులు ఉద్యమకారులు మద్దతుగా స్థాపించారు. స్వతంత్రం కొరకు రక్తాన్ని నమ్ముకుని ఆకలి చంపుకొని రూపాయి పోగుచేసుకొని ఈ పత్రికకు డబ్బులు జమచేసి సమకూర్చారు. అప్పుల పాలు చేసి మూతపడేలా చేశారు.అప్పనంగా ఆ సంస్థ స్థిరాస్థులను కొట్టేయాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు చూసారు. దానిపైన 2012-13 లో అప్పటి బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్యం స్వామి కేస్ వేశారు. ఈ పత్రికను నడిపిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏ.జె. ఎల్) పేరుమీద భారీ స్థాయిలో ఆస్తులు ఉన్నా అని గ్రహించి 2008లో పత్రిక మూతపడేలా చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులు. 2010లో సోనియా, రాహుల్ గాంధీలు స్థాపించిన "యంగ్ ఇండియన్" అనే ప్రైవేట్ సంస్థ ద్వారా( ఏ. జె. ఎల్ )ను కేవలం రూ. 50 లక్షలకు స్వాధీనం చేసుకున్నారు.ఈ లావాదేవీ ద్వారా వారు సుమారు రూ. 2,000 కోట్ల పైన విలువైన రియల్ ఎస్టేట్ ఆస్తులపై నియంత్రణ పొందారు. కాంగ్రెస్ పార్టీ నిధులను %-% అంటే ప్రజల నుండి వచ్చిన డొనేషన్లను %-% ఈ ప్రైవేట్ సంస్థ లావాదేవీల కోసం వాడుకున్నారు. యంగ్ ఇండియన్‌లో స్థాపించి ప్రజల తోటి ఆ షేర్లను కొనపెట్టి76% వాటా సోనియా, రాహుల్ గాంధీల పేర్లో ఉండటంతో, ఈ సంస్థ పూర్తిగా వారి నియంత్రణలో ఉంది. ఇది ఆర్థిక మోసమే కాక, నైతికంగా కూడా చాలా పెద్ద తప్పిదం.ప్రజలకు చేసిన సేవల కోసం ఇవ్వబడిన నిధులను వ్యక్తిగత స్వార్థం కోసం వాడటం ప్రజాధన దుర్వినియోగానికి నిదర్శనం. గాంధీ కుటుంబం సొంత వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకున్నారు.ఈ.డి ఈ వ్యవహారాన్ని మనీలాండరింగ్ కోణంలో విచారిస్తోంది. ఇప్పటికే ఈ.డి రూ. 752 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఏప్రిల్ 2025లో ఈ.డి సోనియా, రాహుల్ గాంధీలపై మనీలాండరింగ్ ఆరోపణలతో అధికారిక ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.గాంధీ కుటుంబం వారి రాజకీయ అధికారం ద్వారా ప్రభుత్వ నిబంధనల్ని తుంచుకుని లాభం పొందారని అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. ఇది కేవలం చట్టపరమైన కేసు మాత్రమే కాదు, దేశ ప్రజల విశ్వాసాలను తలకొరివి పెట్టే మోసం. నేషనల్ హెరాల్డ్ కేసు కాంగ్రెస్ పార్టీ యొక్క లోపాల్ని, గాంధీ కుటుంబం చేసిన నైతిక తప్పుల్ని బహిరంగంగా వెలుగులోకి తెచ్చింది.ఈ కేసు తీర్పు భారత రాజకీయ భవిష్యత్‌పై పెద్దగా ప్రభావం చూపే అవకాశముంది. గాంధీ కుటుంబం చేసిన ఈ చర్యలు, పార్టీని వ్యక్తిగత కుటుంబ ఆస్తిగా మార్చినవిగా చూస్తున్నారు. ప్రజల డబ్బుతో వేల కోట్ల ఆస్తుల్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించడాన్ని ఖండించాల్సిన అవసరం ఉంది.ఈ కేసు ద్వారా కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో రాజకీయంగా ఎదురయ్యే సంక్షోభానికి దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరసనలు తెలుపుతున్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల ఆశలు బతికుండేందుకు ఈ కేసులో సరైన తీర్పు అవసరం.ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న వారిని శిక్షించి ప్రజలకు న్యాయం జరిగేలా చేయాల్సిన సమయం వచ్చింది.ప్రజలు ఇప్పటికైనా జాగృతమై, అసలు నైతిక నాయకత్వం ఎవరిదో గుర్తించాల్సిన అవసరం ఉంది. నేషనల్ హెరాల్డ్ కేసు, గాంధీ కుటుంబం అధికారం ఎలా దుర్వినియోగం చేసిందన్న దానికి స్పష్టమైన ఈడి తన పని తాను చేసుకుంటూ పోతుంది చట్టం ఎవరికి చుట్టం కాదు.కాంగ్రెస్ పార్టీ నాయకులు 2029 లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని కళలు కంటున్నారు.భారత ప్రధాని పైన, కేంద్ర నాయకుల పైన, బీజేపీ నాయకుల పైన అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నరు. అద్దంకి దయాకర్ అనే సంస్కార హీనుడు మైక్ దొరికితే స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడు.ప్రజలు తిరస్కరించిన అంజన్ కుమార్ యాదవ్ దిగజారి మాటాడుతున్నారు.ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికీ ప్రజలే తగిన బుద్ధి చెపుతారు అని జక్కలి రాజు యాదవ్ అన్నారు.

## గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి యత్నించిన టీఆర్ఎస్వి నాయకులు శ్రీనునాయక్ అరెస్టు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19...గతంలో కెసిఆర్ ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి తీసుకువచ్చిన సీఎంఎస్టీ ఈఎల్ పథకాన్ని కొనసాగించాలని గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ పథకం పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ భవన్ (మాసబ్ ట్యాంక్) ముట్టడి చేశారు.



## కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ను కలిసిన బేడ బుడగ సంఘం కులం ప్రతినిధులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19.... హైదరాబాదులో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ను శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణలో నివసిస్తున్న బేడ బుడగ జంగాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని వారి దృష్టికి తీసుకపోవడం జరిగింది. అదేవిధంగా ఏ గ్రూపులో 15 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏ గ్రూపులో మేజర్ కులమైన బుడుగ జంగాలకు చైర్మన్ ఇవ్వాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పత్తి భాషా శివ. రాష్ట్ర కో సెక్రెటరీ కళ్లెం ముత్తు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దేవుడు కుమార్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పెర జంగయ్య. కుల పెద్దలు పత్తి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి.. నిరవధిక సమ్మె..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ను రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి వర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మూడు శాతం వార్షిక పెరుగుదలతో బేసిక్ ం డీఏంహెచ్ఆర్ఏ వేతనం ఇవ్వాలని కోరారు. గత 15 నెలల నుంచి వివిధ సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం, చర్చించడం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీ.ఓ.నెం.21తో తమ ఉద్యోగాలకు అభద్రత ఏర్పడిందని వాపోయారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తక్షణమే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తమకు అనుకూలంగా గట్టిగా వాదించి, ఇప్పుడు మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. స్వార్థ ప్రయోజనాలతో కొంతమంది అధికారులు తమకు నష్టం చేయాలనే దురుద్దేశంతో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే యూనివర్సిటీలలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాండయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ తదితరులు పాల్గొన్నారు.



## ఎంసీపీఐయు ఆధ్వర్యంలో మహమ్మద్ గౌస్ నాలుగో వర్ధంతి

మిర్యాలగూడ , ఏప్రిల్ 19:- (వార్త మిర్రర్)ఎంసీపీఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఎంసీపీఐయు జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అమరత్వం పొందిన మహమ్మద్ గౌస్ నాలుగో వర్ధంతి సభ పోతుగంటి కాశి అధ్యక్షతన మిర్యాలగూడలో జరిగింది ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి సైదమ్మ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు లేని సమాజం రావాలని ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసిన కామ్రేడ్ గౌస్ కి జోహార్లు అర్పించారు దేశంలో నిరంతరం దళితుల మీద దాడులు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు భారత ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో దళితులు తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు పెత్తందారులు దళితుల మీద తీవ్రంగా రెచ్చిపోయి ద్వేషంతో కూడిన దాడులు చేస్తున్నారని గత రెండు దశాబ్దాలుగా గుజరాత్ రాష్ట్రంలో దళితుల మీద దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు మహిళల భద్రత రక్షణకు కఠిన చట్టాలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటులో చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన సిఫారసును అమలు చేయాలని అన్నారు బడుగు బలహీనుల రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరం ప్రతిన పూణాలని ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు భరత్ మోహన్ నాయక్ ఆశీర్వాదం గురువయ్య జ్యోతి కమలమ్మ సాలమ్మ మల్లేష్ రవీందర్ సందీప్ లాలు నాయక్ స్వర్ణమ్మ ఉప్పలమ్మ పాల్గొన్నారు



## అడిషనల్ కలెక్టర్ జి.విరారెడ్డి ని కలిసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్,ఉబ్బు వెంకటయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 19

యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. విరారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం శాలువాతో సత్కరించిన చౌటుప్పల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలవడం జరిగింది. తధానంతరం అడిషనల్ కలెక్టర్ జి.విరారెడ్డి కి వినతి పత్రంలో రైతులు పండించినటువంటి ధన్యమును వర్షం వచ్చినపుడు తడవకుండా ఉండడానికి తార్పాలిన్స్ అవసరం ఉన్నందున వెంటనే (1000) తార్పాలిన్స్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కి ఇవ్వగలరని కోరారు. రైతులకు గోనె సంచులు కొరత లేకుండా అందించగలరని కోరడం జరిగింది.తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలనీ అసిస్టెంట్ కలెక్టర్ జి.విరారెడ్డి ని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,డైరెక్టర్ లు పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఎండీ గౌస్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్,మొగుదాల రమేష్ గౌడ్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి,మొగుదాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శించిన సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 19

ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చౌటుప్పల్ మండల మండలంలోని దేవలమ్మ నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు.రైతులు తమ ధాన్యాన్ని అరబెట్టుకోవాలని తెలిపారు.అకాల వర్షాలు వస్తున్నందున తమ ధాన్యరాశులపై టార్పలిన్లు కప్పుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రంలో లారీలు రావడానికి మట్టి పోయించవలసినదిగా రైతులు చైర్మన్ ని కోరగా వెంటనే స్పందించి మట్టిని పోయించవలసినది గా కార్యదర్శి కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై రమేష్,ఇంచార్జ్ అనిల్, రైతులు పాల్గొన్నారు



## మానవసేవయే మాధవసేవ....

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 19లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ సభ్యులు కంటి ఆసుపత్రి ట్రెజర్ లైన్స్ క్లబ్ మాజీ జోన్ చైర్మన్.గోశిక కరుణాకర్ సుమతి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చిన్న కొండూరు రోడ్ చౌరస్తా వద్ద ఉచిత బిపి షుగర్ పరీక్షలు రోజు వారి కూలీలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవ అధ్యక్షుడు కొసనం రామి రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మానవసేవయే మాధవసేవ అని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ జన్మదిన వివాహ మహొత్సవాలు నిర్వహించుకునే సందర్భాలలో ఇలాంటి సేవ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరు సమాజ సేవకులుగా గుర్తింపబడతారని అన్నారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి, కార్యదర్శి తిరందాసు జగన్నాథ్,కోశాధికారి ఎండి అత్తర్ పాషా,సభ్యులు,కటకం ప్రశాంత్ వేముల నరసింహ,సిలివేరు మంగయ్య, దాచేపల్లి శ్రీనివాస్,కాసుల వెంకటేశం, అయ్యాడపు ప్రతాపరెడ్డి,సురోజు, సత్యనారాయణ,చక్రి,తదితరులు పాల్గొన్నారు..

# శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసులు ముందున్నారు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

చందంపేట ఏప్రిల్ 19 వార్త మిర్రర్ :చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ....శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసులు ముందుంటారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించి పోలీసు శాఖ తరుపున వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గిరిజనులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ముఖ్యంగా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అన్ని రకాల స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల రక్షణకే పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచి ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను పెంచింది అని అన్నారు.త్వరలో దేవరకొండలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100పడకల నుంచి 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం అని అన్నారు.అనంతరం వైద్య శిబిరంలో వైద్యులు




చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. అనంతరం పోలీస్ శాఖ వారు ఎమ్మెల్యే ను మెమెంటో అందజేసి,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుదాం

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 19

చౌటుప్పల పురపాలిక పరిధి లోని చందన పాఠశాలలో ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది.యు.కే.జి.పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వకేషన్ ధృవీకరణ పత్రముల పంపిణీ కార్యక్రమం నిర్వహించడము జరిగినది. ముఖ్యఅతిథి,ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.రేపటి ఉత్తమ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం మన ముఖ్యమైన విధి అని పేర్కొన్నారు.పిల్లలను అత్యంత సహనంతో సమయం కేటాయించి చదివించాలన్నారు.ఈ కార్యక్రమంలో చందన స్కూల్ డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను విద్యార్థులు నిశితంగా పరిశీలించి వారి అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. ముఖ్యంగా వార్తాపత్రికల ను కొని చదివే అలవాటు తల్లిదండ్రులు నిత్యం పాటించాలని మారుతున్న కాలానుగుణంగా వస్తున్న వైజ్ఞానిక మార్పులను తాము నేర్చుకొని తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు...

## "ఇంటర్వ్యూ"



కల్వకుర్తి ఏప్రిల్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి వార్త మిర్రర్ ప్రతినిధి శనివారం ఉదయం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కల్వకుర్తి ఏపీవో రాజుతో ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది.మిర్రర్:- మీ మండల పరిధిలో ఎంతమంది జాబ్ కార్డులు కలిగి ఉన్నారు. యాక్టివ్ గా ఉన్నవారి సంఖ్య..?మండలంలో 24 గ్రామపంచాయతీ ల పరిధిలో మొత్తం జాబ్ కార్డులు 9309 ఉండగా ఇందులో 6000 యాక్టివ్ లో ఉన్నాయని వార్త మిర్రర్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. మిర్రర్:-మండలంలోని ఎన్ని నర్సరీలు ఉన్నాయి.?ఏపీవో:-24 ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 1,21000 మొక్కలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం ఇప్పటికే 90 శాతం మొక్కలు ఎదుగుదలకు చేరాయి.రోడ్డుకు ఇరువైపులా నాటేందుకు టేకోమా,గుల్ మోహర్,చైనా బాదం,టేకు, కానుగు,గౌడ్స్ కోసం ఈత చెట్లు మరియు పండ్లు,పూల మొక్కలను పెంచడం జరుగుతుంది. ఈ మొక్కలను జూన్ నెలలో వనమహోత్సవ కార్యక్రమానికి సిద్ధంగా ఉంచుతామని అన్నారు. మిర్రర్:-ప్రస్తుతం ఉపాధి హామీ ద్వారా ఎలాంటి పనులు చేపడుతున్నారు.?ఏపీవో:-ఉపాధి హామీ ద్వారా రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు చదును,నాటిన మొక్కలకు ఫినిషింగ్,రోడ్డు పనులు, కందకాల, వంటి పనులు కొనసాగుతున్నాయి. మిర్రర్:- పనుల ఎంపికకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?ఏపీవో:-మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే ప్రతి పని ముందుగా ఆ ఊరి గ్రామలో ఉండే పనులను గ్రామసభలో కార్యదర్శి ఆధ్వర్యంలో ఆమోదంతో పనులను ముందుగానే గుర్తించి వాటిని పూర్తి చేసే విధంగా ముందుకు సాగుతాం ముఖ్యంగా కుంటల్లో పూడికతీత, పొలాలకు వెళ్లే బాటలు,రోడ్డుకి ఇరువైపుల కంప చెట్లు ల తొలగింపు వంటి పనులు రైతులకు ఉపయోగపడే పనులు చేపడుతున్నాం. మిర్రర్:- ఎండాకాలంలో కూలీలకు మీ సూచనలు ఏమిటి.?ఏపీవో:-ప్రతి కార్మికుడు ఉదయం 7 గంటల కు వెళ్లి ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శి, టి ఏ సూచించిన విధంగా రోజువారి కూలి 307 రూపాయలు పడేవిధంగా పనిచేసుకొని రావాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అందరూ సరిపడ వాటర్ తీసుకెళ్లాలని ఓఆర్ఎస్,టెంట్, మెడికల్ కిట్టు, ఉపాధి కూలీలకు అందించడం జరుగుతుందని ప్రతి గంటకు ఓసారి 10 నుంచి 15 ని"లు విశ్రాంతి తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు తెలియజేశారు. అలాగే పని లేక ఇబ్బంది పడుతున్న వారికి అడిగిన వెంటనే తమ సొంత ఊర్లోనే పని కల్పించడం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ఉద్దేశం అని కల్వకుర్తి ఏపీవో రాజు అన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 19

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా మరియు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు పీఆర్ టీయూ టిఎస్ ఆధ్వర్యంలో డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎంఆర్సి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, టిఆర్టిఎఫ్ రాష్ట్ర నాయకుడు బొల్లె చిన్నయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షుడు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శులు బాపురావు, నరేష్, ఉషకోల రాము, రిషి, తరంగిని, రజిత, పద్మ, ఉమారాణి, వెంకటేశ్వర్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామాలయం కళ్యాణ మండప నిర్మాణానికి దుబాయి వారధి సంఘం విరాళం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామ శ్రీ సీతా రామాలయం లోని కళ్యాణ మండపం నిర్మాణానికి దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంత కలిసి రూ 45,500 రూపాయలని విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన దుబాయ్ కి వెళ్ళిన గ్రామానికి చెందిన యువకులు అంత కలిసి సంఘం గా ఏర్పడి గ్రామం లో పలు ఆధ్యాత్మిక, సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగానే గ్రామంలోని శ్రీ సీతా రామాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు దసమందం వెంకటేశ్వర్లు, వాసరీ రవి, బెజ్జంకి మోహన్, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ ఉప సర్పంచ్లు ఆర్మూరు నరేందర్, జకిలేటి హరీష్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వారధి సంఘం సభ్యులు కోల శ్రీనివాస్, తొట్లే విష్ణు, అంబల్ల భూమరెడ్డి, న్యావ నంది రాజ్ కుమార్, రవి,గ్రామ నాయకులు అయిలేని భీమారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, ఎనుగంటి పెద్ద లింబయ్య, దుగ్యాల రాంపతి రావు, ఎనుగంటి శంకర్, దొంగ గంగారెడ్డి, గుజ్జుల కిరణ్ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి, దుబాయ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అల్లీపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ రైతు వేదిక లో వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ పామ్ పంట సాగుపైన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా రాయికల్ వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని, చీడ పీడల బెడద తక్కువ ఉంటుందని, కోతుల బెడద ఉండదని ప్రస్తుతం టన్ను ధర 21000/- రూపాయలకు చేరుకుందని, రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని , దీని సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దయెత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహిస్తున్నాయని ఆసక్తి గల రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారికి, లేదా ఉద్యానవన విస్తర్ణ అధికారికి దరఖాస్తులు ఇవ్వవలసింది గా కోరారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ వ్యవసాయ విస్తర్ణ అధికారిని సృజన, ఉద్యాన విస్తీర్ణ అధికారి రాజేష్, అల్లీపూర్ పాక్స్ చైర్మన్ రాజలింగం యాదవ్, అల్లీపూర్ మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, అల్లీపూర్ రైతు మిత్ర ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు తిరుమల శంకర్, వోరుగంటి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ లో స్వీట్లు పంచిన డాాఎం పిడమర్తి రవి

దేవరకొండ ఏప్రిల్ 19 వార్త మిర్రర్ :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సందర్భంలో నేడు దేవరకొండకు డాాఎం పిడమర్తి రవి విచ్చేసినారు. పట్టణంలోని డాాఎం బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్, దళిత సంఘాల నేతలతో కలిసి స్వీట్లు పంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ, మాదిగ ఉపకులా సామాజిక వర్గం వారు అండగా ఉండాలన్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కి ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ. ఐఎన్టియూసీఇన్చార్జ్ పొట్టేపాక మురళి కృష్ణ, మాదిగ జేఏసీ ఇన్ ఛార్జ్ చిరంజీవి, మాజీ ఎంపీటీసీ ఏకుల వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పండ్ల శ్రీను, కంబాలపల్లి వెంకటయ్య, పొట్ట సుగుణయ్య. ఎర్ర కృష్ణ జాంభవ్. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు. తదితరులు పాల్గొన్నారు.